# మట్టి వినాయకుడినే పూజిద్దాం.. నీటి వనరులను కాపాడుకుందాం

**కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి విజ్ఞప్తి**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

కల్వకుర్తి నియోజక వర్గం ప్రజలు వినాయక చవితి పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ జరుపుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వినాయక చవితి మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే పవిత్రమైన పండుగ అని, విఘ్నాలను తొలగించే వినాయకుడిని భక్తిశ్రద్ధలతో పూజించడంతో పాటు సమాజానికి మంచి సందేశాన్ని అందించేలా పండుగను నిర్వహించుకోవాలని ఆయన సూచించారు. భక్తితో పాటు బాధ్యతను కలుపుకొని పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. మన పూర్వీకులు ప్రకృతితో మమేకమై పండుగలను నిర్వహించేవారని, మట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాలను పూజించి అనంతరం అదే మట్టిని ప్రకృతిలో కలిపేవారని గోలి శ్రీనివాస్ రెడ్డి గుర్తుచేశారు. అయితే ప్రస్తుతం ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రసాయన రంగులు, ప్లాస్టిక్ వంటి పదార్థాలతో తయారయ్యే విగ్రహాల వల్ల చెరువులు, కుంటలు, నదులు, ఇతర నీటి వనరులు కలుషితమయ్యే ప్రమాదం ఉందన్నారు. దీనివల్ల జలచరాలు, చేపలు, నీటి మొక్కలకు కూడా నష్టం కలిగే అవకాశం ఉందని తెలిపారు. ఈ వినాయక చవితికి ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలను ప్రోత్సహించాలని, సహజ రంగులతో తయారు చేసిన విగ్రహాలను వినియోగించాలని సూచించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, పూజా సామగ్రి, ప్లాస్టిక్ కవర్లు, ఇతర వ్యర్థాలను చెరువులు, కుంటలు, కాలువలు, నదుల్లో వేయకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. కల్వకుర్తి నియోజకవర్గంలోని చెరువులు, కుంటలు, వ్యవసాయ భూములు ప్రజల జీవనానికి ఎంతో కీలకమని అన్నారు. నీటి వనరులను కాపాడటం అంటే రైతులను, వ్యవసాయాన్ని, భవిష్యత్ తరాలను కాపాడటమేనని పేర్కొన్నారు. పండుగ పేరుతో ప్రకృతికి నష్టం కలిగించకుండా పర్యావరణహితంగా వేడుకలను నిర్వహించుకోవాలని సూచించారు. యువత, విద్యార్థులు, మహిళలు, రైతులు, వ్యాపారులు, వినాయక మండపాల నిర్వాహకులు, అన్ని వర్గాల ప్రజలు పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని గోలి శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. ప్రతి గ్రామం, ప్రతి కాలనీలో మట్టి వినాయకుడి ప్రాధాన్యతపై అవగాహన కల్పించాలని, మండపాల వద్ద పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. పండుగ అంటే కేవలం సంబరాలు మాత్రమే కాదు.. సమాజం పట్ల మన బాధ్యతను గుర్తు చేసుకునే సందర్భం కూడా అని ఆయన పేర్కొన్నారు. చిన్నారులకు, భవిష్యత్ తరాలకు పరిశుభ్రమైన, పచ్చని వాతావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. ఈసారి కల్వకుర్తి నియోజకవర్గంలోపర్యావరణహిత వినాయక చవితి" నిర్వహించేలా ప్రజలు ముందుకు రావాలని ఆయన ఆకాంక్షించారు. ప్రతి ఇంట్లో మట్టి వినాయకుడిని ప్రతిష్ఠించి, ప్రతి గ్రామంలో పర్యావరణ పరిరక్షణకు నాంది



పలకాలని పిలుపునిచ్చారు. వినాయకుడి ఆశీస్సులతో కల్వకుర్తి నియోజకవర్గం సుభిక్షంగా ఉండాలని, ప్రతి కుటుంబంలో ఆనందం వెల్లివిరియాలని, రైతు కుటుంబాల్లో సంతోషం నెలకొనాలని, ప్రతి గ్రామం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని గోలి శ్రీనివాస్ రెడ్డి ఆకాంక్షించారు. మట్టి వినాయకుడిని పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుకుందాం!

మన పండుగను కాపాడుకుందాం..మన ప్రకృతిని కాపాడుకుందాం!మన కల్వకుర్తిని పరిశుభ్రంగా, పచ్చగా తీర్చిదిద్దుకుందాం అని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు.

# లక్ష సభ్యత్వ లక్ష్యాన్ని చేరుకుందాం..

**వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సెక్రటరీ సర్వీసెస్ జూలూరు రమేష్ బాబు**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

సామాజిక సేవలను మరింత విస్తృతం చేసేందుకు నూతన క్లబ్బుల ఏర్పాటు అవసరం సమిష్టి కృషితో లక్ష సభ్యత్వాన్ని సాధిద్దాం వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ప్రపంచవ్యాప్తంగా అనేక సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ, ఆపదలో ఉన్న ఎంతోమందికి చేయూతనందిస్తూ ముందుకు సాగుతున్నామని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సెక్రటరీ సర్వీసెస్ జూలూరు రమేష్ బాబు అన్నారు. వాసవి క్లబ్ డిస్టిక్ వి-103 ఏ రెండో క్యాబినెట్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అంతర్జాతీయ అధ్యక్షుడు సిద్ధ సూర్య ప్రకాశరావు నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించేందుకు ప్రతి ఒక్క వాసవి క్లబ్ సభ్యుడు భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. ప్రపంచవ్యాప్తంగా లక్ష మంది వాసవి క్లబ్ సభ్యత్వాలను సాధించాలన్నది అంతర్జాతీయ అధ్యక్షుడి ఆకాంక్ష అని, ఆ లక్ష్యాన్ని సమిష్టి కృషితో సాధించి ఆయనకు జన్మదిన కానుకగా అందించాలని రమేష్ బాబు కోరారు. సెప్టెంబర్ 11న అంతర్జాతీయ అధ్యక్షుడు సిద్ధ సూర్య ప్రకాశరావు జన్మదినోత్సవం సందర్భంగా, సెప్టెంబర్ 10వ తేదీలోపు లక్ష సభ్యత్వాల లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు వాసవి క్లబ్ కుటుంబ సభ్యులంతా తమ వంతు కృషి చేయాలని సూచించారు. సామాజిక సేవా కార్యక్రమాలను భవిష్యత్తులో మరింత పెద్ద ఎత్తున చేపట్టాలంటే సభ్యత్వాలను పెంచడంతో పాటు నూతన వాసవి క్లబ్బులను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇందులో భాగంగా వి-103 ఏ డిస్టిక్ పరిధిలో ఐదు నూతన క్లబ్బులను ఏర్పాటు చేయాలని సమావేశం నిర్ణయించింది. ఈ కార్యక్రమానికి వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ మాజీ అధ్యక్షుడు పాత సుదర్శన్ ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. డిస్టిక్ గవర్నర్ వారాల శ్రీనివాస్, ఇరుకుల



వీరేశం, గుడిపల్లి రమేష్, ఉప్పల హరేందర్, విశ్వనాథ శ్రీనివాస్, ఆలిమిళ్ల మనోజ్ కుమార్, నాగరాజు, గట్టు రాణితో పాటు జిల్లా పరిధిలోని పీఎస్టీలు, వాసవి క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## మట్టి వినాయకులను పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం

**బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణి**

అగ్నిధార న్యూస్ ,(రామగుండం) :

పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణి పిలుపునిచ్చారు. ఆదివారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో ఆమె ఆధ్వర్యంలో మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ రసాయనాలతో తయారు చేసిన విగ్రహాలను చెరువులు, నదుల్లో నిమజ్జనం చేయడం వల్ల నీటి కాలుష్యం పెరిగి జలచరాలు, పర్యావరణానికి నష్టం కలుగుతుందని తెలిపారు. మట్టి వినాయకులను పూజించడం ద్వారా సంప్రదాయాన్ని కాపాడటంతో పాటు పర్యావరణాన్ని పరిరక్షించవచ్చన్నారు. ప్రజలు, యువత, మహిళలు మట్టి విగ్రహాలను వినియోగించి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో జనగామ మండల అధ్యక్షుడు గుండబోయిన భూమయ్య, లక్ష్మీనగర్ మండల అధ్యక్షురాలు ఊరగొండ అపర్ణ, బీజేపీ లేబర్ సెల్ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ తడగొండ నరసయ్య, మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు ఎల్తూరి సరిత, నాయకులు కొట్టే నరేష్, అందే రాజ్‌కుమార్‌చారి, సాతిరి గంగరాజు, కొమ్మల స్వామి, జక్కుల ప్రవీణ్, పద్మ, ఎల్తూరి రాజయ్య, పాకాల నరసింహారెడ్డి, హనుమాన్ల వెంకటేష్, అంకరి భరత్, లింగాల శంకర్, నిహారిక తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌కు అండగా నిలవాలి

**39వ డివిజన్‌లో ఇంటింటి ప్రచారం**

అగ్నిధార న్యూస్,(రామగుండం) :

కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన పూర్తిచేసుకున్న సందర్భంగా 39వ డివిజన్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్పొరేటర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తిప్పారపు శ్రీనివాస్, తిప్పారపు మానస శరత్ ఆధ్వర్యంలో గడపగడపకు కరపత్రాలు పంపిణీ చేస్తూ రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అండగా నిలవాలని నాయకులు కోరారు. కార్యక్రమానికి ఎస్సీ సెల్ అధ్యక్షుడు, జోనల్ ఇన్‌చార్జి తాళ్లపల్లి యుగంధర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. డివిజన్ అధ్యక్షుడు యాకూబ్, కలవల అరుణ్, బిన్నీ, ప్రశాంత్, శ్రావణ్, సంతోష్, శ్రీధర్‌తో పాటు డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

## మట్టి గణపతిని పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం

అగ్నిధార న్యూస్ (ఓదెల) :

వినాయక చవితి ఉత్సవాలను పర్యావరణహితంగా నిర్వహించాలని పొత్కపల్లి ఎస్సై సనత్‌రెడ్డి సూచించారు. రసాయన రంగులతో తయారు చేసిన విగ్రహాలకు బదులుగా మట్టి గణపతి ప్రతిమలను పూజించాలని కోరారు. ఓదెల మండల కేంద్రంలో సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ప్రజలకు ఉచితంగా మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ రసాయన రంగుల విగ్రహాల నిమజ్జనంతో జలవనరులు కలుషితమయ్యే ప్రమాదం ఉందన్నారు. మట్టి విగ్రహాలు నీటిలో త్వరగా కరిగిపోవడంతో పర్యావరణానికి మేలు జరుగుతుందని తెలిపారు. మట్టి గణపతులపై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్న ఫౌండేషన్ సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి మెరుగు భీష్మాచారి, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, సభ్యులు ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు, క్యాతం వెంకటేశ్వర్లు, మెరుగు సారంగం, క్యాతం మల్లేశం, అల్లం సతీష్, వేణు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఉద్యమాల యోధురాలు మోతిబాయి

**చివరి శ్వాస వరకు ప్రజల కోసమే పోరాటం**

**సంస్మరణ సభలో సహచరుడు చంద్రన్న**

అగ్నిధార న్యూస్,( రామగుండం) :

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా, చివరి శ్వాస వరకు ప్రజా ఉద్యమాల్లో నిస్వార్థంగా పనిచేసిన కుర్సంగ మోతిబాయి (రాధక్క, సుమిత్రక్క) సేవలు చిరస్మరణీయమని ఆమె సహచరుడు చంద్రన్న అన్నారు. ఆదివారం ఎన్టీపీసీలోనీ అన్నపూర్ణ కాలనీలో రాధక్క ( మోతిబాయి) సంస్మరణ సభ ఏర్పాటు చేసి ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ మోతిబాయి మూడు దశాబ్దాలకు పైగా అటవీ ప్రాంతాల్లో ప్రజా ఉద్యమాల్లో క్రియాశీలంగా పనిచేశారని చంద్రన్న తెలిపారు. 1984లో ఉద్యమంలోకి ప్రవేశించి సిర్పూర్, చెన్నూర్ ప్రాంతాల్లో బాధ్యతలు నిర్వహించారని పేర్కొన్నారు. అనంతరం పార్టీ, ఏరియా కమిటీ, జిల్లా కమిటీ స్థాయిల్లో బాధ్యతలు చేపట్టడంతో పాటు మహిళా సంఘాల కార్యక్రమాల్లోనూ కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. అనారోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేశారని తెలిపారు. ప్రజల కోసం పనిచేస్తున్న క్రమంలో పలుమార్లు అరెస్టై జైలు జీవితం గడిపారని, అనేక కేసులను ఎదుర్కొన్నారని చంద్రన్న పేర్కొన్నారు. 2015లో జైలు నుంచి విడుదలైన అనంతరం కూడా అనారోగ్య సమస్యలను అధిగమిస్తూ ప్రజల కోసం పనిచేశారని, చివరకు గుండెపోటుతో మృతి చెందారని తెలిపారు. మోతిబాయి ఏ ఆశయాల కోసం జీవితాన్ని అంకితం చేశారో, అదే స్ఫూర్తితో రాజ్యాంగబద్ధంగా ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని చంద్రన్న స్పష్టం చేశారు. సంస్మరణ సభకు హాజరైన మిత్రులు, శ్రేయోభిలాషులు, ఉద్యమ సహచరులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమానికి కుర్సంగ వెంకటేశ్ అధ్యక్షత వహించారు.

## సామూహిక నిరసనల్లో పాల్గొనాలి

అగ్నిధార న్యూస్,(రామగుండం) :

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీల అమలులో విఫలమై కార్మికులు, ప్రజలపై నిర్బంధాన్ని కొనసాగిస్తోందని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎ. ముత్యం రావు ఆరోపించారు. ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఈ నెల 16న జిల్లా కలెక్టరేట్ ఎదుట నిర్వహించే సామూహిక నిరసన దీక్షలో కార్మికులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. గోదావరిఖని శ్రామిక భవన్‌లో ఆదివారం సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ముత్యం రావు మాట్లాడుతూ ఆశా, అంగన్‌వాడీ, మధ్యాహ్న భోజన, గ్రామ పంచాయతీ, మున్సిపల్, ఆర్టీసీ, విద్యుత్, సింగరేణి, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ తదితర రంగాల కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల హామీలను అమలు చేయాలని కోరుతున్న కార్మికులపై నిర్బంధ చర్యలు సరికావన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారంతో పాటు ఎన్నికల హామీల అమలుకు చేపట్టే నిరసనలో అన్ని అనుబంధ యూనియన్ల ప్రతినిధులు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు టి. రాజారెడ్డి, జిల్లా అధ్యక్షుడు వేల్పుల కుమారస్వామి, కోశాధికారి రామాచారి, ఉపాధ్యక్షులు ఎన్. బిక్షపతి, ఎం. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశం

అగ్నిధార న్యూస్,(రామగుండం) :

రామగుండం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం ఉదయం 11.30 గంటలకు కాంగ్రెస్ పార్టీ ముఖ్య సమావేశం నిర్వహించనున్నట్లు కార్పొరేషన్ అధ్యక్షుడు బొంతల రాజేష్ తెలిపారు. ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్‌ఠాకూర్ స్వయంగా పాల్గొని పార్టీ శ్రేణులతో ముఖాముఖి మాట్లాడనున్నట్లు పేర్కొన్నారు. నియోజకవర్గంలోని పార్టీ ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, ఇన్‌చార్జులు, యూత్ కాంగ్రెస్, ఎస్సీ, బీసీ, మైనార్టీ సెల్ బాధ్యులు, కార్యకర్తలు సకాలంలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన ధ్యాప నిఖిల్ రెడ్డి



అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

ఊర్కొండ మండలంలోని మాధారం గ్రామానికి చెందిన కొండపల్లి సుమంత్ ప్రమాదంలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న స్థానిక మాజీ సర్పంచ్, కాంగ్రెస్ మండల పార్టీ మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ ధ్యాప నిఖిల్ రెడ్డి మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల ద్వారా 5000 అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ధ్యాప నిఖిల్ రెడ్డి యువసేన సభ్యులు ఉన్నారు.

## తెలంగాణ రక్షణ సేనలోకి నాగోబా ప్రధాన పూజారి

**ఆదివాసీ నేతల చేరిక.. అక్టోబర్‌లో ఇంద్రవెల్లిలో భారీ సభ**

అగ్నిధార న్యూస్ ,(హైదరాబాద్) :

కేస్లాపూర్ నాగోబా దేవాలయ ప్రధాన పూజారి మేస్రం ఆనందరావు తెలంగాణ రక్షణ సేనలో చేరారు. ఆదివారం బంజారాహిల్స్‌లోని పార్టీ కార్యాలయంలో పలువురు సర్పంచులు, ముఖ్య నాయకులతో కలిసి పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవిత సమక్షంలో కండువాలు కప్పుకున్నారు. ఈ చేరికతో పార్టీకి మరింత బలం చేకూరుతుందని నాయకులు భావిస్తున్నారు. ఆనందరావుతో పాటు గిన్నెర సర్పంచ్ మేస్రం భీమ్‌రావు, ముత్తనూరు సర్పంచ్ రిట్టె విఠల్, ఆసోద సర్పంచ్ నగేశ్, పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బోథ్ మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు తదితరులు పాల్గొన్నారు.

**ఇంద్రవెల్లిలో భారీ సభ**

అక్టోబరులో ఇంద్రవెల్లి వేదికగా భారీ బహిరంగ సభ నిర్వహించేందుకు తెలంగాణ రక్షణ సేన ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఈ నెల 20న కొడంగల్ నియోజకవర్గంలోని కోస్గిలో పాంచజన్య సంకల్ప సభ నిర్వహించనున్నారు. అనంతరం ఇంద్రవెల్లి సభ తేదీని ప్రకటించనున్నారు. ఆదివాసీలు, గోండులు, బంజారాలను పెద్ద సంఖ్యలో పార్టీలో చేర్చుకోవడమే లక్ష్యంగా కవిత వ్యూహరచన చేస్తున్నారు.

## 20 ఏళ్ల సేవలకు ఉత్తమ వైద్య పురస్కారం

అగ్నిధార న్యూస్,( రామగుండం) :

పారంపర్య ఆయుర్వేద వైద్య రంగంలో రెండు దశాబ్దాలుగా సేవలందిస్తున్న చిదురాల రవీందర్‌కు ప్రతిష్టాత్మక ఉత్తమ వైద్య పురస్కారం లభించింది. భద్రాచలంలోని పద్మశాలి కళ్యాణ మండపంలో నిర్వహించిన తెలంగాణ పారంపర్య వైద్య మహాసభ సంఘం ద్వితీయ మహాసభల్లో శ్రీశ్రీశ్రీ అమరావతి శైవక్షేత్ర పీఠాధిపతి శివ స్వామి చేతుల మీదుగా ఆయన ఈ అవార్డును అందుకున్నారు. శ్రీ లక్ష్మీ ఆయుర్వేద నిలయం ద్వారా 20 ఏళ్లుగా వైద్య సేవలు అందిస్తున్న రవీందర్‌ను మహాసభ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. పారంపర్య వైద్య విధానాల పరిరక్షణకు, ప్రజలకు ఆయుర్వేద వైద్యాన్ని చేరువ చేసేందుకు ఆయన చేస్తున్న సేవలను గుర్తించి ఈ పురస్కారం అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రవీందర్ మహాసభ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

## రాధక్క జీవితం ఆదివాసీ హక్కుల పోరాటానికి స్ఫూర్తి

**ఆమె ఆశయాల సాధనే నిజమైన నివాళి**

**సమతా సైనిక్ దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా. మార్షల్ దుర్గం నగేష్**

అగ్నిధార న్యూస్,(రామగుండం) :

ఆదివాసీ హక్కుల సాధన కోసం జీవితాంతం పోరాడిన కామ్రేడ్ రాధక్క (మోతుబాయి) ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆమెకు అందించే నిజమైన నివాళి అని సమతా సైనిక్ దళ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా. మార్షల్ దుర్గం నగేష్ అన్నారు. ఆదివారం రామగుండం ఎన్టీపీసీ అన్నపూర్ణ కాలనీలో నిర్వహించిన రాధక్క సంస్మరణ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా రాధక్క చిత్రపటానికి మాజీ జెడ్పీటీసీ, మాజీ ఎంపీపీ, గౌడ సంఘం రాష్ట్ర నాయకుడు గోపగాని సారయ్యగౌడ్, సింగం సత్తయ్యగౌడ్, తెలంగాణ రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు ముడిమడుగుల మల్లన్న, పౌర హక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు శ్రీపతి గోపాల్, భారత్ బచావో పెద్దపల్లి జిల్లా కన్వీనర్ శంకర్ తదితరులతో కలిసి కామ్రేడ్ రాధక్క చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ.. కామ్రేడ్ రాధక్కకు తన తరఫున, సమతా సైనిక్ దళ్ తెలంగాణ రాష్ట్ర శాఖ తరఫున విప్లవ జోహార్లు అర్పిస్తున్నట్లు తెలిపారు. రాధక్క కుటుంబ సభ్యులు, సహచరులు, అభిమానులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

**పోరాట ప్రస్థానానికి వీడ్కోలు**

రాధక్క మరణం ఒక వ్యక్తి మరణం మాత్రమే కాదని, ఆదివాసీ హక్కుల కోసం జీవితాన్ని అంకితం చేసిన గొప్ప పోరాట ప్రస్థానానికి వీడ్కోలు అని నగేష్ పేర్కొన్నారు. పేదరికం, సామాజిక అన్యాయం, దోపిడీ, అణచివేతల మధ్య పెరిగిన ఒక ఆదివాసీ మహిళ తన సమాజం ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం జీవితాంతం పోరాడటం స్ఫూర్తిదాయకమన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఆదివాసీలు ఎదుర్కొంటున్న భూమి, అడవి, జీవనాధార సమస్యలను గుర్తించిన రాధక్క 1984లో ఉద్యమంలోకి ప్రవేశించారని తెలిపారు. మూడు దశాబ్దాలకు పైగా ఆదివాసీ ప్రజల మధ్య ఉంటూ వారి హక్కుల కోసం నిరంతరం పోరాడారని కొనియాడారు. జల్--జంగల్--జమీన్ కోసం ఆమె సాగించిన పోరాటం ఆదివాసీ ఉద్యమ చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిపోతుందన్నారు.

**అంబేద్కర్ ఆశయాలతో సామాజిక న్యాయం**

ఆదివాసీ మహిళలు సామాజిక అన్యాయాలను ఎదుర్కొంటూనే హక్కుల సాధన ఉద్యమాల్లో భాగస్వాములు కావాలని రాధక్క జీవితం చాటిచెప్పిందని నగేష్ అన్నారు. డా. బాబాసాహెబ్ అంబేద్కర్ చూపిన సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం, సామాజిక న్యాయం విలువలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. ఆదివాసీలకు సమాన హక్కులతో పాటు విద్య, వైద్యం, భూమిపై హక్కులు, జీవనోపాధి అవకాశాలు అందేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు. అణగారిన వర్గాల హక్కుల కోసం సాగిన పోరాటాలను ముందుకు తీసుకెళ్లడమే రాధక్కకు ఇచ్చే నిజమైన నివాళి అని స్పష్టం చేశారు. రాజ్యాంగం ప్రతి పౌరుడికి గౌరవంగా జీవించే హక్కును కల్పించిందని, ఆ హక్కులు సమాజంలోని చివరి వ్యక్తికి చేరే వరకు ప్రజాస్వామ్యవాదులు, సామాజిక ఉద్యమకారులు ఐక్యంగా పోరాడాలని డా. నగేష్ పిలుపునిచ్చారు.

## ఆటో జేఏసీ ధర్నాకు తీన్మార్ మల్లన్నను ఆహ్వానం

అగ్నిధార న్యూస్ ,(హైదరాబాద్) :

ఈ నెల 15న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర ఆటో యూనియన్ల జేఏసీ ధర్నాకు ముఖ్యఅతిథిగా హాజరు కావాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్‌పీ) రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను ఆహ్వానించినట్లు జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు మంద రవికుమార్ తెలిపారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుగుడాల సాయిలుతో కలిసి ఆదివారం మల్లన్నను కలిసి ధర్నా కార్యక్రమానికి ఆహ్వానపత్రం అందజేశారు. ఆటో కార్మికుల సమస్యలు, హక్కుల సాధన కోసం నిర్వహిస్తున్న ధర్నాకు వివిధ ఆటో యూనియన్ల నాయకులు, కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఆటో కార్మికుల సమస్యలపై ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## అసెంబ్లీ గంట మోగితే.. రూ. కోట్లలోనే ఖర్చు!

**హైదరాబాద్:** తెలంగాణ అసెంబ్లీలో ప్రస్తుతం జరుగుతున్న సమావేశాల్లో స్పీకర్ గంట మోగించగానే చర్చ మొదలవుతోంది. కానీ ఆ గంట మోగడం వెనుక ప్రతి గంటకు రూ. 15 నుంచి 20 లక్షల వరకు ఖర్చవుతుందని ఢిల్లీకి చెందిన స్వతంత్ర ఎన్జీవో సంస్థ పీఆర్ఎస్ లెజిస్లేటివ్ రీసెర్చ్ సేకరించిన గణాంకాలు చెబుతున్నాయి.

# రాధక్క ఆశయాల సాధనకు కృషి చేయాలి

**ప్రజా ఉద్యమాల యోధురాలిగా సేవలు చిరస్మరణీయం**

**అగ్నిధార న్యూస్ ,(రామగుండం) :**

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా చివరి శ్వాస వరకు ప్రజా ఉద్యమాల్లో నిస్వార్థంగా పనిచేసిన కుర్సంగ మోతీబాయి అలియాస్ రాధక్క, సుమిత్రక్క సేవలు చిరస్మరణీయమని ఆమె సహచరుడు చంద్రన్న అన్నారు. ఆదివారం ఎన్టీపీసీ అన్నపూర్ణ కాలనీలో రాధక్క సంస్మరణ సభ నిర్వహించి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చంద్రన్న మాట్లాడుతూ రాధక్క మూడు దశాబ్దాలకు పైగా అటవీ ప్రాంతాల్లో ప్రజా ఉద్యమాల్లో పనిచేశారని తెలిపారు. 1984లో ఉద్యమంలోకి ప్రవేశించి సిర్పూర్, చెన్నూర్ ప్రాంతాల్లో బాధ్యతలు నిర్వహించారని, అనంతరం పార్టీ, ఏరియా, జిల్లా కమిటీ స్థాయిల్లో బాధ్యతలు చేపట్టడంతోపాటు మహిళా సంఘాల కార్యక్రమాల్లో కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. అనారోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేశారని పేర్కొన్నారు. ప్రజల కోసం పనిచేస్తున్న క్రమంలో పలుమార్లు అరెస్టై జైలు జీవితం గడిపారని, అనేక కేసులను ఎదుర్కొన్నారని చంద్రన్న తెలిపారు. 2015లో జైలు నుంచి విడుదలైన అనంతరం కూడా అనారోగ్య సమస్యలను అధిగమిస్తూ ప్రజల కోసం పనిచేశారని, చివరకు గుండెపోటుతో మృతిచెందారని పేర్కొన్నారు. రాధక్క ఏ ఆశయాల కోసం జీవితాన్ని అంకితం చేశారో అదే స్ఫూర్తితో రాజ్యాంగబద్ధంగా ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని స్పష్టం చేశారు.

**ఆదివాసీ హక్కుల కోసం పోరాటం**

సంస్మరణ సభలో పౌరహక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి నక్క నారాయణరావు, ఉస్మానియా విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ ఖాసీం, మాజీ కేంద్ర కమిటీ సభ్యుడు మల్లా రాజరెడ్డి తదితరులు మాట్లాడుతూ పేద ఆదివాసీ కుటుంబంలో జన్మించిన రాధక్క భూమి, అడవి, జీవనాధార హక్కుల కోసం తన జీవితాన్ని అంకితం చేశారని తెలిపారు. ఆదివాసీ మహిళలు ఎదుర్కొంటున్న సామాజిక వివక్ష, అణచివేతకు వ్యతిరేకంగా ఆమె చేసిన కృషి స్ఫూర్తిదాయకమన్నారు. ఆదివాసీలకు విద్య, వైద్యం, భూమి, ఉపాధి హక్కులు సమగ్రంగా అందేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు. సామాజిక న్యాయం, సమానత్వం, అణగారిన వర్గాల హక్కుల పరిరక్షణ కోసం ప్రజాస్వామ్య పద్ధతుల్లో పోరాటాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. రాధక్క పోరాట జీవితాన్ని భవిష్యత్ తరాలకు పరిచయం చేయాల్సిన బాధ్యత ప్రజా సంఘాలపై ఉందన్నారు.

సమతా సైనిక్ దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా. మార్షల్ దుర్గం నగేష్ మాట్లాడుతూ రాధక్క ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆమెకు నిజమైన నివాళి అన్నారు. డా. బాబాసాహెబ్ అంబేద్కర్ చూపిన సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం, సామాజిక న్యాయం మార్గంలో అణగారిన వర్గాల హక్కుల కోసం ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

కార్యక్రమానికి కుర్సంగ వెంకటేశ్ అధ్యక్షత వహించారు. తెలంగాణ రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు ముడిమడుగుల మల్లన్న, గోపగాని సారయ్యగౌడ్, శ్రీపతి గోపాల్, శంకర్, ప్రజా ఫ్రంట్, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ, తుడుందెబ్బ తదితర ప్రజా సంఘాల నాయకులు, రాధక్క కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, మాజీ ఉద్యమ సహచరులు, అభిమానులు పాల్గొని నివాళులర్పించారు.

## రామాసిపల్లి మైసమ్మ ఆశీర్వాదం ప్రజలపై ఉండాలి



**బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో రామాసిపల్లి మైసమ్మ తల్లి బోనాల ఉత్సవాలను గ్రామ ప్రజలు, భక్తులు ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా నిర్వహించిన బోనాల ఉత్సవాల్లో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మైసమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి ఆశీస్సులు పొందారు, అనంతరం సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ,ప్రతి గ్రామంలో ఆధ్యాత్మికతతో పాటు ఐక్యత, సోదరభావం పెంపొందించేలా ఇలాంటి పండుగలు ఎంతో ముఖ్యమని తెలిపారు, ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, మైసమ్మ తల్లి ఆశీస్సులు ప్రతి కుటుంబంపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, బోనాల ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఉప్పల చారి ట్రబుల్ ట్రస్ట్ ద్వారా మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

కల్వకుర్తి మండలంలోని పంజుగుల గ్రామం గోపాల్ అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈ విషయాన్ని గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతుడు కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో , బి ఆర్ ఎస్వీ రాష్ట్ర నాయకుడు దారమోని గణేష్,మాజీ వార్డు సభ్యులు రొడ్డ ప్రభాకర్, మహ్మద్ ఖాజా,పెద్దరాజు చంద్రయ్య, రామస్వామి, రొడ్డ ఎలిశా, మండహెచ్ చంద్రయ్య, ఆంధ్రయ్య,అంజయ్య,సాయిలు, మోగులయ్య, యువకులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## తలకొండపల్లి మండలంలో కాంగ్రెస్‌కు జోష్.. భారీగా చేరికలు



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

తలకొండపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీకి రోజురోజుకూ పెరుగుతున్న ఆదరణకు తాజా చేరికలు నిదర్శనంగా నిలిచాయి. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. స్వతంత్రంగా గెలుపొందిన పుల్సింగ్ తండా గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ నాయక్, ఉప సర్పంచ్ జర్పుల సురేష్ నాయక్‌తో పాటు పాలక మండలి సభ్యులు, అలాగే పడమటి తండా ఉప సర్పంచ్ రాత్లావత్ కిషన్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి సమక్షంలో, తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాసు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి. ఈ చేరికలను సమన్వయం చేయడంలో వీరన్నపల్లి గ్రామ సర్పంచ్ రామ్ లక్ష్మణ్ యాదవ్, ఉప సర్పంచ్ రాఘవేందర్ యాదవ్, మెదక్‌పల్లి సర్పంచ్ అవురుచింతల రమేష్, రాజేందర్ నాయక్ కీలకంగా వ్యవహరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో నమ్మకం రోజురోజుకూ పెరుగుతోందన్నారు. ప్రజల కోసం పనిచేసే నాయకులు, ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీలోకి రావడం శుభపరిణామమని పేర్కొన్నారు. తలకొండపల్లి మండలంలో గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేసి, ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో , పి సి సి సభ్యులు శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ ముదిరాజ్, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి రఘురాములు, సీనియర్ నాయకులు రేణు రెడ్డి, అవాంచ నర్సింహ రెడ్డి, యాదయ్య గౌడ్, మిన్నల డేవిడ్, మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, కిషన్, నరేందర్ గౌడ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివ, చిత్తరంజన్ దాస్, రాజు రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

## సాయుధ పోరాట స్ఫూర్తి సభను విజయవంతం చేయాలి

**సీపీఐ నగర కార్యదర్శి కనకరాజ్**

**అగ్నిధార న్యూస్,(రామగు ండం) :**

నిజాం నిరంకుశ, ఫ్యూడల్ పాలనకు వ్యతిరేకంగా సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం చారిత్రాత్మకమైందని సీపీఐ నగర కార్యదర్శి కే.కనకరాజ్ అన్నారు. ఈ నెల 15న గోదావరిఖని మెయిన్ చౌరస్తాలో నిర్వహించనున్న తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల స్ఫూర్తి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సాయుధ పోరాటంలో కమ్యూనిస్టులు, ఆంధ్ర మహాసభ నాయకత్వంలో రైతులు కీలక పాత్ర పోషించారని తెలిపారు. భూస్వామ్య, జమీందారీ దోపిడీకి వ్యతిరేకంగా సాగిన పోరాటంలో వేలాది గ్రామాలు విముక్తి పొందాయని, 4,500 మంది పోరాట యోధులు అమరులయ్యారని పేర్కొన్నారు. దొడ్డి కొమురయ్య తొలి అమరుడిగా చరిత్రలో నిలిచారని తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరించే ప్రయత్నాలను మానుకోవాలని బీజేపీని కోరారు. రాజకీయ ప్రయోజనాల కోసం చారిత్రక ఉద్యమాన్ని వివాదాస్పదం చేయడం సరికాదన్నారు. తెలంగాణ పోరాట చరిత్రను ప్రజలకు వివరించేందుకు స్ఫూర్తి సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సభకు సీపీఐ జిల్లా కార్యదర్శి తాంద్ర సదానందం, రాష్ట్ర సమితి సభ్యులు గోషిక మోహన్, గౌతం గోవర్ధన్, యూనియన్ నాయకులు మడ్డి ఎల్లాగౌడ్, కే.స్వామి తదితరులు ముఖ్య అతిథులుగా హాజరవుతారని కనకరాజ్ తెలిపారు.

## డీజే నిర్వాహకులకు పోలీసుల హెచ్చరికలు



**అగ్నిధార న్యూస్ సుల్తానాబాద్**

వినాయక నవరాత్రుల సందర్భంగా మండలంలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా సుల్తానాబాద్ మండల పరిధిలోని డీజె నిర్వాహకులు డీజె వినియోగానికి సంబంధించి చట్టపరమైన నిబంధనలు, శబ్ద కాలుష్య నియంత్రణ నిబంధనలు మరియు పోలీసుల సూచనలను తప్పనిసరిగా పాటించాలని హెచ్చరించారు. అనుమతులు లేకుండా డీజెలను వినియోగించడం, నిర్ణీత సమయాలను అతిక్రమించడం, అధిక శబ్దంతో ప్రజలకు ఇబ్బంది కలిగించడం వంటి చర్యలకు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు స్పష్టం చేశారు. వినాయక నవరాత్రుల కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని, పోలీసులకు ప్రజలు మరియు నిర్వాహకులు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ సీఐ రంజిత్ రావు, ఎస్సై చంద్రకుమార్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కులాల మధ్య చిచ్చు పెడితే సహించేది లేదు




**తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలపై బండి వెంకటరెడ్డి తీవ్ర ఆగ్రహం**

**అగ్నిధార న్యూస్ పానుగల్లు వనపర్తి జిల్లా:**

ప్రతి కులంలో మంచి, చెడు వ్యక్తులు ఉంటారని, కొందరి తీరును మొత్తం కులానికి ఆపాదిస్తూ మాట్లాడటం సరికాదని కొల్లాపూర్ తాలూకా రెడ్డి సేవా సమితి అధ్యక్షుడు బండి వెంకటరెడ్డి అన్నారు. తీన్మార్ మల్లన్న చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ ఆదివారం కొల్లాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బండి వెంకటరెడ్డి మాట్లాడుతూ కులాలను విడదీసి, ప్రజల మధ్య ఐక్యతను దెబ్బతీసేలా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం సమాజానికి హానికరమన్నారు. ఇలాంటి వ్యాఖ్యలపై సంబంధిత నిఘా సంస్థలు, పోలీసు అధికారులు దృష్టి సారించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. సెక్యులర్ దేశంలో కులాలు, మతాలు అన్నదమ్ముల్లా కలిసి జీవిస్తున్న సమయంలో కులాల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నాలను అడ్డుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. సమాజంలో శాంతి, సామరస్యాలను దెబ్బతీసే వ్యాఖ్యలు పునరావృతం కాకుండా చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

కార్యక్రమంలో సమితి వైస్ ప్రెసిడెంట్ అన్నారం అచ్చుతారెడ్డి, ట్రెజరర్ జగదీశ్వర్ రెడ్డి, సలహాదారు రేమద్దుల ప్రతాపరెడ్డి పాల్గొన్నారు.

## ఎంఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడికి సన్మానం

**అగ్నిధార న్యూస్,(పెద్దపల్లి) :**

మహాజన సోషలిస్టు పార్టీ (ఎంఎస్పీ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా నూతనంగా నియమితులైన ఇంజం వెంకటస్వామిని ఆదివారం పెద్దపల్లిలోని వైట్‌హౌస్‌లో టీపీసీసీ నాయకుడు పెర్క శ్యామ్ ఘనంగా సన్మానించారు. శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పెర్క శ్యామ్ మాట్లాడుతూ సామాజిక న్యాయం, ప్రజా హక్కులు, ఎస్సీ వర్గీకరణతో పాటు పలు ప్రజా సమస్యల పరిష్కారం కోసం వెంకటస్వామి దశాబ్దాలుగా ఉద్యమాల్లో చురుకుగా పనిచేశారని కొనియాడారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు వివిధ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి రాష్ట్ర అధ్యక్షుడిగా నియమితులు కావడం ఆయన సేవలకు గుర్తింపన్నారు. కొత్త బాధ్యతలతో పార్టీని బలోపేతం చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎంఆర్పీఎస్ నాయకుడు అంబాల రాజేందర్ తదితరులు పాల్గొని వెంకటస్వామికి శుభాకాంక్షలు తెలిపారు.

## మట్టి గణపతితో పర్యావరణ పరిరక్షణ

**అగ్నిధార న్యూస్,(సుల్తానాబాద్) :**

మట్టి గణపతులను పూజించి పర్యావరణాన్ని పరిరక్షించాలని సామాజిక కార్యకర్త తుమ్మ రాజ్‌కుమార్ పిలుపునిచ్చారు. సుల్తానాబాద్ పట్టణంలోని గాంధీనగర్‌లో ఆయన ఆధ్వర్యంలో ఆదివారం ప్రజలకు ఉచితంగా మట్టి గణపతి ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాజ్‌కుమార్ మాట్లాడుతూ.. గత 18 ఏళ్లుగా యువ సంకల్ప ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా మట్టి గణపతి ప్రతిమలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. వినాయక నవరాత్రుల్లో ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని కోరారు. నవరాత్రి ఉత్సవాలను ఆనందోత్సాహాలతో, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా శాంతియుతంగా నిర్వహించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో యువ సంకల్ప ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి తుమ్మని శాంత్, సభ్యులు విశ్వనాథ్, గాలిపెల్లి కుమార్, చాతల శివ, నిఖిలేష్, శ్రీమణి, ఉద్భవ్, నీరజ్‌కుమార్, ఇంద్ర తదితరులు పాల్గొన్నారు.

## 15న ఇన్‌సర్వీస్ టెట్ ప్రాథమిక కీ

**అగ్ని ధార న్యూస్ ,(హైదరాబాద్) :**

ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులకు నిర్వహించిన టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్) ప్రాథమిక 'కీ'ని ఈ నెల 15న విడుదల చేయనున్నట్లు పరీక్ష కన్వీనర్ గాజర్ల రమేశ్ తెలిపారు. సెప్టెంబరు 8, 9 తేదీల్లో నిర్వహించిన పరీక్షకు 24,986 మంది దరఖాస్తు చేసుకోగా.. 22,477 మంది హాజరయ్యారు. ప్రాథమిక కీ విడుదల అనంతరం అభ్యర్థులు సెప్టెంబరు 15 నుంచి అక్టోబరు 1 వరకు ఆన్‌లైన్‌లో అభ్యంతరాలు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ప్రశ్నల సమాధానాలపై అభ్యంతరం ఉంటే సంబంధిత ఆధారాలతో నిర్ణీత గడువులోగా నమోదు చేయాలని సూచించారు. గడువు ముగిసిన తర్వాత వచ్చిన అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోమని అధికారులు స్పష్టం చేశారు

## ఆలస్యమైనా పెన్షన్ పెంపు సాధిస్తాం

**ఈపీఎస్-95 పెన్షనర్లకు ఎన్ఏసీ భరోసా**

**అగ్నిధార న్యూస్,(హైదరాబాద్):**

ఈపీఎస్–95 పెన్షనర్ల కనీస పెన్షన్ పెంపు కోసం పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని నేషనల్ అజిటేషన్ కమిటీ (ఎన్ఏసీ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీలక్ష్మి కరవది తెలిపారు. పెన్షన్ పెంపు విషయంలో జాప్యం జరుగుతున్నప్పటికీ.. పోరాటం ద్వారా సాధించుకుంటామని స్పష్టం చేశారు. ఎన్ఏసీ కేంద్ర కమిటీ అధ్యక్షులు కమాండర్ అశోక్ రావత్, ప్రధాన కార్యదర్శి వీరేందర్‌సింగ్ రజావత్ తదితరులు ఢిల్లీలో కనీస పెన్షన్ పెంపుపై చర్చలకు సిద్ధంగా ఉన్న సమయంలో కేంద్ర పీఎఫ్ కమిషనర్ రమేష్ కృష్ణమూర్తి వారిని చర్చలకు ఆహ్వానించినట్లు తెలిపారు. పెన్షనర్ల దుస్థితి, కనీస పెన్షన్ పెంపు ఆవశ్యకతను గణాంకాలతో సహా కమిటీ వివరించినట్లు జాతీయ ప్రధాన సమన్వయకర్త రమాకాంత్ వెల్లడించారని పేర్కొన్నారు. దేశ ఆర్థికాభివృద్ధికి దశాబ్దాల పాటు సేవలందించిన కార్మికులు పదవీ విరమణ అనంతరం కనీస అవసరాలు తీర్చుకోలేని పరిస్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తగిన పెన్షన్, వైద్య సదుపాయాలు లేక అనేక మంది ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సుమారు పదేళ్లుగా కనీస పెన్షన్ పెంపు కోసం ఉద్యమం కొనసాగుతున్నా కేంద్రం నుంచి సరైన స్పందన లేకపోవడం బాధాకరమన్నారు. పెన్షన్ పెంపు సాధించే వరకు ఉద్యమం ఆగదు. పెన్షనర్లు నిరాశ చెందకుండా భవిష్యత్ పోరాటాలకు పెద్ద సంఖ్యలో సమీకరించాలి అని శ్రీలక్ష్మి కరవది పిలుపునిచ్చారు.

## కులాంతర వివాహం చేసుకున్నారని ఇల్లు కూల్చివేత

**దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి**

**సమతా సైనిక్ దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా. మార్షల్ దుర్గం నగేష్**

**అగ్నిధార న్యూస్,(పెద్దపల్లి) :**

కులాంతర వివాహం చేసుకున్నారనే అక్కసుతో యువకుడి కుటుంబంపై దాడి చేసి, వారి నివాసాన్ని కూల్చివేసిన ఘటనను సమతా సైనిక్ దళ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా. మార్షల్ దుర్గం నగేష్ తీవ్రంగా ఖండించారు. జోగులాంబ గద్వాల జిల్లా రేపల్లె గ్రామంలో చోటుచేసుకున్న ఈ ఘటనపై ఆయన దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రేమ వివాహం చేసుకున్నారనే కారణంతో నిరుపేద కుటుంబం నివాసాన్ని ధ్వంసం చేయడం అమానుషమని పేర్కొన్నారు.

**ట్రాక్టర్‌తో గోడలు కూల్చివేత**

రేపల్లె గ్రామానికి చెందిన రంగముని, అదే గ్రామానికి చెందిన బోయ కులానికి చెందిన ఇనేశ్వరిని ప్రేమించి కులాంతర వివాహం చేసుకున్నాడు. ఈ వివాహం ఇష్టం లేని యువతి బంధువులు, మరికొందరు గ్రామస్థులు కక్ష పెంచుకున్నారని బాధితుల కథనం. యువతిని మరోచోటుకు తీసుకెళ్లారన్న కోపంతో రంగముని తల్లిదండ్రులు, సోదరులు నివసిస్తున్న రెండు గదుల ఇంటిని ట్రాక్టర్‌తో ఢీకొట్టి కూల్చివేసినట్లు తెలిపారు. కష్టపడి సంపాదించిన సొమ్ముతో నిర్మించుకున్న ఇంటిని నేలమట్టం చేయడంపై నగేష్ ఆవేదన వ్యక్తం చేశారు.

**బాధితులకు రక్షణ కల్పించాలి**

కులం పేరుతో దాడులకు పాల్పడటం, నిరుపేదల ఆస్తులను ధ్వంసం చేయడం ప్రజాస్వామ్య సమాజంలో ఆమోదయోగ్యం కాదని నగేష్ పేర్కొన్నారు. ఘటనకు బాధ్యులైన వారందరిపై చట్టపరమైన చర్యలు తీసుకుని కఠినంగా శిక్షించాలని పోలీసు అధికారులను కోరారు. కులాంతర వివాహం చేసుకున్న యువతతోపాటు వారి కుటుంబాలకు తక్షణమే రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## మట్టి గణపతిని పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుకుందాం

**అగ్నిధార న్యూస్,(మంథని) :**

పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి గణపతి విగ్రహాలను పూజించాలని మంథని మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ కోరారు. ఆదివారం పట్టణంలోని గాంధీచౌక్‌లో మున్సిపల్ కమిషనర్ ఎన్.మనోహర్‌తో కలిసి మట్టి గణపతి విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలను పర్యావరణహితంగా నిర్వహించాలని సూచించారు. జలవనరులను కాపాడుతూ భక్తిశ్రద్ధలతో పండుగ జరుపుకోవాలన్నారు. ఉత్సవాల్లో ప్లాస్టిక్ కవర్లు, ప్లాస్టిక్ ప్లేట్ల వినియోగాన్ని నివారించి పర్యావరణహిత వస్తువులను వినియోగించాలని కోరారు.

## రామగుండం భవిష్యత్తు కోసం దూరదృష్టితో అభివృద్ధి

**అసత్య ప్రచారాలను తిప్పికొట్టాలి**

**అగ్నిధార న్యూస్,(రామగుండం):**

రామగుండం నియోజకవర్గాన్ని ప్రణాళికాబద్ధమైన నగరంగా అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ దూరదృష్టితో ముందుకు సాగుతున్నారని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. తాత్కాలిక రాజకీయ ప్రయోజనాల కోసం కొందరు అభివృద్ధి పనులపై అసత్య ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. రాబోయే 20--30 ఏళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని రహదారుల విస్తరణ, మౌలిక వసతుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గోదావరిఖనిలో చేపడుతున్న పనులు ప్రజలకు నష్టం కలిగించేందుకు కాదని, రోడ్ల విస్తరణ, నగర సుందరీకరణ, ప్రజా ప్రయోజనాల కోసమేనని పేర్కొన్నారు. రోడ్డు ఆక్రమణల విషయంలో భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నగర అభివృద్ధిని అడ్డుకునే దుష్ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని, ప్రణాళికాబద్ధమైన అభివృద్ధికి ప్రజలంతా సహకరించాలని కోరారు.

